ఘనంగా సైన్స్ డే సంబరాలు

● సైన్సుడే వేడుకల్లో మాజీ మంత్రి సురేష్

మార్కాపురం: డాక్టర్ శామ్యూల్ జార్జి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం జరిగిన నేషనల్ సైన్సుడే వేడుకల్లో మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొన్నారు. సీవీ రామన్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎస్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైన్సు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. డీన్ మస్తానయ్య, ఎన్ఎస్ఎస్ పీఓ సురేష్, హెచ్ఓడీలు డాక్టర్ కె. డానియేల్, డాక్టర్ కె.రాజగోపాల్, సాధూనాయక్, సత్యనారాయణ, రమాదేవి పాల్గొన్నారు.

జార్జి ఫార్మసీ కళాశాలలో..

డాక్టర్ శామ్యూల్ జార్జి ఫార్మసీ కళాశాలలో సైన్సు దినోత్సవం నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్, కమలా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి.సుధాకర్, డీన్ మస్తానయ్య, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ వై.రాజాజయరామ్, సునీత, శ్రీకాంత్ పాల్గొన్నారు. విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.



సీవీ రామన్‌కు నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి సురేష్

ఏ1 గ్లోబల్ ఇంజినీరింగ్ కాలేజీలో

మార్కాపురం: భౌతిక శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత సీవీరామన్ మహనీయులని ఏ1 గ్లోబల్ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్, ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషేర్ ఆలీబేగ్ అన్నారు. శుక్రవారం జాతీయ సైన్సు దినోత్సవాన్ని కళాశాలలో నిర్వహించారు. డైరెక్టర్ మీర్జా మహ్మద్ మసూద్ ఆలీబేగ్, ప్రిన్సిపాల్ శ్రీధర్ పాల్గొన్నారు.

విశ్వభారతి స్కూల్‌లో..

గిద్దలూరు రూరల్: పట్టణంలోని కొంగలవీడు రోడ్డులో విశ్వభారతి స్కూల్ ఆవరణలో శుక్రవారం సైన్స్ డే సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రంగస్వామిరెడ్డి, ఎంఈఓ కావడి వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రిన్సిపల్ బండారు ఆదిలక్ష్మీ పాల్గొన్నారు.



ప్రాజెక్టులను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఆల్ఫా స్కూల్‌లో..

పొదిలి: స్థానిక ఆల్ఫా ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాలలో శుక్రవారం సైన్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామన్ ఎఫెక్ట్ గురించి విద్యార్థులకు వివరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆల్ఫా విద్యా సంస్థల చైర్మన్ మాలకొండారెడ్డి మాట్లాడుతూ చిన్నతనం నుంచే విద్యార్థులు సైన్సుపై అవగాహన పెంచుకోవాలన్నారు. గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు విద్యార్థి దశ నుంచే కృషి చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఉన్నత ప్రాజెక్టులను గుర్తించి వారికి బహుమతులు అందచేశారు. ప్రిన్సిపాల్ ఏడుకొండలు, శశికళ, నజీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సైన్సు ప్రదర్శనను తిలకిస్తున్న హెచ్ఎం



సీవీ రామన్‌కు నివాళులర్పిస్తున్న షంషేర్ ఆలీబేగ్

ప్రజలు సుభిక్షంగా ఉండాలి

● వైఎస్సార్ సీపీ మార్కాపురం సమన్వయకర్త అన్నా రాంబాబు

పొదిలి రూరల్: దేవుని దయతో సకాలంలో వర్షాలు పడి, చేతి నిండా పని దొరికి, పాడి పంటలతో పిల్లపాపలతో అందరు సుభిక్షంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ మార్కాపురం సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు ఆకాంక్షించారు. గురువారం రాత్రి పొదిలి మండలం ఈగలపాడులో సంగమేశ్వర, అన్నవరం రామాలింగేశ్వర తిరునాళ్లు వైభవంగా జరిగాయి. ముందుగా అన్నవరంలో గ్రామస్తులు ఆయనకు మేళతాళాలతో స్వాగతం పలికారు. అనంతరం రామలింగేశ్వరస్వామి దర్శనానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం తిరునాళ్లలో వైఎస్సార్‌సీపీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభపై ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కొత్తపులి బ్రహ్మారెడ్డి, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కేవీ రమణారెడ్డి, గుజ్జుల సంజీవరెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.



అన్నవరంలో వైఎస్సార్ సీపీ ప్రభపై మాట్లాడుతున్న అన్నా రాంబాబు

గోవులను కాపాడండి

మార్కాపురం: పట్టణంలో గోవులను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు శుక్రవారం సీఐ, పట్టణ ఎస్సైకి వినతిపత్రాలు అందించారు. మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలోని గోవులను వాటర్ ట్యాంకు దగ్గర స్థలంలో ఉంచారని, పలువురు అక్కడ వ్యర్థాలను పారేయడంతో దుర్వాసనతో, సరైన సమయానికి తిండి, నీరు లేక చనిపోతున్నాయని తెలిపారు. రాబోయే వేసవిలో పరిస్థితి ఇంకా తీవ్రంగా ఉంటుందని, గోశాలలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు శాసనాల సరోజినీ, బొంతల కృష్ణ, చిన్నయ్య, లక్ష్మి కోరారు.

ప్రభుత్వ భూములపై నిఘా పెట్టండి

● కలెక్టర్ తమీమ్ అన్సారియా

మార్కాపురం: ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులదేనని, భూములపై గట్టి నిఘాపెట్టాలని కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా చెప్పారు. జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణతో కలిసి మార్కాపురం పట్టణంలోని సౌజన్య ఫంక్షన్ హాలులో శుక్రవారం డివిజన్ స్థాయిలోని తహశీల్దార్‌లు, ఆర్ఐలు, రెవెన్యూ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక పరిస్థితులను వీఆర్ఓలు, సర్వేయర్లు, నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను విడిపించి కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. వీటితో పాటు మీకోసం, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను పరిష్కరించాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాల్లో జరుగుతున్న రీసర్వే ప్రక్రియను రైతుల సమక్షంలోనే నిర్వహించాలని, నిబంధనల ప్రకారం ముందుగా నోటీసులు ఇవ్వాలని అన్నారు. సర్వే చేసిన అనంతరం రైతుల నుంచి రసీదు తీసుకోవాలని సూచించారు. రీసర్వే పురోగతిని ప్రతిరోజూ తాను సమీక్షిస్తానని చెప్పారు. ఏమైనా అవకతవకలున్నట్లు గుర్తిస్తే బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మ్యుటేషన్ ప్రక్రియలో కచ్చితంగా నిబంధనలు పాటించాలని, ఆన్‌లైన్‌లో ఉన్న వ్యక్తులే ఫీల్డులో ఉన్నారో లేదో సర్వేయర్లు పరిశీలించాలని చెప్పారు. వివరాలు సరిపోకపోతే తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లాలన్నారు. అటవీ భూముల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో డీఆర్ఓ బీ చిన్నఓబులేసు, సబ్‌కలెక్టర్ త్రివినాగ్, సర్వే ఏడీ గౌస్‌బాషా, హౌసింగ్ పీడీ శ్రీనివాసప్రసాద్, తహశీల్దార్‌లు, ఎన్‌ఫోర్సుమెంటు డీటీలు, సర్వేయర్లు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

కోర్టువారి ఉత్తరుల మేరకు

వేలం ప్రకటన

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

ఇ.పి.నెం. 95/2013 ఇన్ ఓ.యస్. నెం : 42/2013

పులిదోలా హరినాథ్ ... డిహెచ్ఆర్. / ప్లెంటిఫ్

VS

బొల్లాని మధుసూధనరావు ... జెడిఆర్ / డిఫెండెంట్

To, బొల్లాని మధు సూధన్‌రావు, టీచర్
S/o పద్మనాభయ్య
Old, ING. Vysa Bank Road,
Giddalur, Post & Mandal
Prkasam Dist, జెడిఆర్ / డిఫెండెంట్

కోర్టువారి ఉత్తరుల ప్రకారం క్రింది తెలిపిన షెడ్యూలు ఆస్తిని మార్కాపురం సినియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో **తేది : 22-03-2025**న ఉదయం 10:30గంటలకు వేలం వేయుటకు పేపరు ప్రకటన ద్వారా తెలియజేయుచున్నారు. కావున ఆసక్తి కలిగిన వారు వేలం పాటలో పాల్గొని కోర్టువారి షరతులకు లోబడి వేలం పాటలోని హెచ్చుపాట ధరకు 1/4 వంతు చెల్లించి క్రింది షెడ్యూలు ఆస్తిని సొంతం చేసుకొనుటకు మిగిలిన సైకం కోర్టు వారు నిర్ణయించిన తేది నాటికి చెల్లించి కోర్టు ద్వారా రిజిష్టర్ పొందవచ్చునని తెలియజేయడమైనది.

షెడ్యూలు ఆస్తి వివరాలు : ప్రకాశం జిల్లా మార్కాపురం డిస్ట్రిక్ రిజిష్టర్ ఆఫీస్, గిద్దలూరు సబ్ రిజిష్టర్ ఆఫీస్, షెడ్యూలు ఆస్తి గిద్దలూరు గ్రామ పంచాయితీలో ఉన్నది. డోర్ నెంబర్ : 7-15-79 పాతబడిపోయిన మిద్దె, **హద్దులు : తూర్పు:** రస్తా (ఓల్డ్ వైశ్యాబ్యాంక్ రోడ్డు) **దక్షిణం :** రోడ్డు, **పడమర :** చిన్న రోడ్డు, **ఉత్తరం :** చీతిరాల మధుసూధన్‌రావు ఇల్లు

ఇందుకు హద్దులకు లోనైన 64.5 చదరపు గజాల స్థలం లోని పాతబడిపోయిన మిద్దె.

అమినా వ్యాల్యు : 40,00,000/-
డి.హెచ్.ఆర్.వ్యాల్యు : 4,00,000/-
మార్కెట్ వ్యాల్యు : 3,87,000/-

స్థలం : మార్కాపురం
తేది: 28-2-2025

ఇట్లు
నామ సుబ్బారావు, ఎం.ఎ.బి.ఎల్
డిహెచ్ఆర్ తరుపు న్యాయవాది
మార్కాపురం, ప్రకాశం జిల్లా. 9441067352

లోక కల్యాణం కోసం గాయత్రి యజ్ఞం

గిద్దలూరు రూరల్: లోక కల్యాణం కోసం గాయత్రి యజ్ఞం నిర్వహిస్తున్నామని రామక్రిష్ణ ధ్యాన మందిరం నిర్వాహకుడు పి.హనుమంతారెడ్డి అన్నారు. మాఘమాస అమావాస్య సందర్భంగా పట్టణంలోని కాశినాయన కుంటలోని గాయత్రి మాత ఆలయం ఆవరణలో శుక్రవారం గాయత్రి యజ్ఞం నిర్వహించారు.

వైభవంగా వీరభద్రుని కల్యాణం

తర్లుపాడు: స్థానిక భద్రకాళీ సమేత వీరభద్రుని కల్యాణం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. వేద పండితులు రవిశర్మ, రంగనాథ శర్మ, ఆర్ ఎస్ శర్మ, కృష్ణ శర్మ, సాయిమోహన్, భార్గవ్ శర్మలు స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించిన కల్యాణ మండపంపై ప్రతిష్టించి అంగరంగ వైభవంగా కల్యాణం నిర్వహించారు. గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున చేరుకుని స్వామివారి కల్యాణాన్ని తిలకించి పరవశించిపోయారు. ఆలయ చైర్మన్ నేరెళ్ల సాంబశివరావు, కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. కల్యాణం అనంతరం అన్నప్రసాద వితరణ జరిగింది.

సురభేశ్వరకోనలో ప్రత్యేక పూజలు

కంభం: మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని తురిమెళ్ల సురభేశ్వరకోనలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో నెమలి వాహన ఉత్సవం నిర్వహించారు. గ్రామోత్సవంలో భక్తులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గోగుళదిన్నె వెంగళరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

దర్జీలు ఐక్యంగా ఉండాలి

కొనకనమిట్ల: దర్జీలు ఐక్యంగా ఉండి తమ సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని టైలర్స్ అసోసియేషన్ నాయకులు రాఘవయ్య, చెన్నారావు, పిల్లి చిన్న, రమణయ్య అన్నారు. కుట్టు మిషన్ సృష్టికర్త విలియం హోవే జయంతి సందర్భంగా శుక్రవారం కొనకనమిట్లలో మండల టైలర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు మునగపాటి వెంకట చెన్నారావు అధ్యక్షతన టైలర్స్ డే నిర్వహించారు.

రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలి

మార్కాపురం టౌన్: రెవెన్యూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో గిద్దలూరు, అర్ధవీడు, పెద్దారవీడు, కంభం, కొమరోలు, రాచర్ల మండలాల తహసీల్దార్‌లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహిస్తున్న మీకోసం కార్యక్రమంలో, రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. రీసర్వే విషయంలో ఎటువంటి పొరపాట్లు జరగకూడదని ఆదేశించారు.

నేటి నుంచి ఇంటర్మీడియెట్ పరీక్షలు ప్రారంభం

కొమరోలు: నేటి నుంచి ఇంటర్మీడియెట్ పరీక్షలు ప్రారంభమవుతున్నట్లు పరీక్ష కేంద్రం చీఫ్ ఎస్.ప్రభాకర్ తెలిపారు. మండలంలో 473 మంది ఇంటర్మీడియెట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షలు రాస్తున్నట్లు చెప్పారు. ప్రథమ సంవత్సరం 251 మంది, ద్వితీయ సంవత్సరం 222 మంది పరీక్షలు రాస్తున్నారని, కొమరోలులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సబ్సిడీ పరికరాల పరిశీలన

కంభం: మండలంలోని 12 రైతు సేవాకేంద్రాల పరిధిలో గతంలో ఇచ్చిన సబ్సిడీ యంత్రాలను జిల్లా వ్యవసాయ కేంద్రం వ్యవసాయాధికారి శ్రీనివాసనాయక్ శుక్రవారం పరిశీలించారు. పనిముట్లకు సంబంధించిన ఇన్వాయిస్‌లను పరిశీలించారు. పరికరాలను ఎప్పటికప్పుడు జాగ్రత్తగా వాడుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారిణి డీ స్వరూప, ఏఈఓ శివగంగ ప్రసాద్, ఆయా గ్రామాల వ్యవసాయ సహాయకులు, గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

మార్కాపురం టౌన్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను అలరిస్తున్నాయి. గుండ్లకమ్మ నదీ ఒడ్డున ఉన్న మృత్యుంజయ శివాలయం వద్ద, భగత్‌సింగ్ నగర్‌లోని ఆలయం వద్ద, బ్రహ్మంగారి గుడి వద్ద జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చాలా సంవత్సరాల తర్వాత భగత్‌సింగ్ కాలనీలో ప్రదర్శించిన పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి పూర్తినాటకం చూసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున వచ్చారు. అనంతరం కళాకారులు జి.ఆదినారాయణరెడ్డి, ఆకుల రామయ్య, బి.రామసుబ్బారెడ్డి, జి.జయరావు, బత్తుల కాశయ్య, గుమ్మా చిన్న వెంకటేశ్వర్లును పలువురు సన్మానించారు.

డ్రగ్స్ వాడితే అనర్థం

మార్కాపురం: డ్రగ్స్ వాడితే అనర్థమని, వాటికి దూరంగా ఉండాలని ఎక్సైజ్ సీఐ వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రాయవరంలో డ్రగ్స్ వాడకంతో వచ్చే అనర్థాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.

క్రీడాకారులకు అభినందనలు

కొనకనమిట్ల: జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో తమ పాఠశాల క్రీడాకారులు 2024-25 అకడమిక్ ఇయర్‌లో పాల్గొని సత్తా చాటారని హెచ్ఎం విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం క్రీడాకారులకు నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన క్రీడాకరులకు మెమెంటోలు అందజేసి అభినందించారు. కబడ్డీ, రగ్బీ, హ్యాండ్‌బాల్, రెజ్లింగ్, అథ్లెటిక్స్, సెపక్‌త్రా క్రీడల్లో పాల్గొని సత్తాచాటారని హెచ్ఎం అన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో 80 మంది పాల్గొనగా వారిలో 10 మంది జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ముఖ్యంగా తమ పాఠశాల క్రీడాకారుడు దుర్భాకుల ఉమాశంకర్ ఎక్కువగా బహుమతులు సాధించారని, పి.నరహరి కబడ్డీ నేషనల్ మహారాష్ట్ర, వి.విష్ణువర్ధన్‌రెడ్డి రెజ్లింగ్‌లో నేషనల్ ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్పూర్ ఆలిండియాలో 9వ స్థానం సాధించారన్నారు. ఆట ఏదైనా పతకాలు సాధించేలా, రాణించేలా కృషి చేసిన పాఠశాల పీడీ బాలగురవయ్యను హెచ్‌ంతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందిస్తూ సన్మానించారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

గిద్దలూరు రూరల్: వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటించాలని స్థానిక సీఐ కె.సురేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర మోటారు వెహికల్ చట్టం మార్చి 1 వ తేదీ నుంచి అమలులోకి వస్తుందని అందుకు అనుగుణంగా వాహనదారులు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఆ చట్టం ప్రకారం కొత్త చలానాలు అమలవుతాయన్నారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తమ వాహనాలకు సంబంధించిన పత్రాలను అన్ని కలిగి ఉండాలన్నారు. తప్పకుండా హెల్మెట్ ఉపయోగించాలన్నారు. గతంలో హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే వారికి రూ.135 జరిమానా ఉండేదని, కొత్త చట్టం ప్రకారం రూ.1000 చలానా విధిస్తారన్నారు. అదే విధంగా అన్ని చలానాలు పెరిగాయని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలకు లోబడి వాహనాలు నడుపుతూ పోలీసులకు సహకరించాలని కోరారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన కృష్ణాజిల్లా, మచిలీపట్నం, M/s.NSP (నవ్య సాయి ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్) తరుపున మేనేజింగ్ డైరెక్టర్ అయిన శ్రీ సానా వెంకట రెడ్డి గారి కుమారుడు సానా నారాయణ రెడ్డి గారు ప్రకాశం జిల్లా, పెద్దారవీడు మండలం, ప్రగళ్ళపాడు గ్రామ పంచాయితీ లోని సర్వే నెం. 109, 112 - 2B, 112-2A1, 111-2, 94, 101/1, 101/3, 101/5, 110, 111/1, 110, 111-1, 93, 99, 101-6, 94, 100-1, 99, 92/2A, 93, 97/1, 101/5, 101/2, 96/1, 95/4, 98, 101/1, 101/4 ను. దాఖలా య-112.30సెంట్లు భూమిని క్రింద తెలిపిన 1-8 భూ యజమానుల నుండి కొనుగోలు చేయుటకు ... [illegible]

దిగువ షెడ్యూల్ దాఖలా 1వ వారి నుండి. ప్రకాశం జిల్లా, మార్కాపురం, ఓల్డ్ సాయిబాబా గుడి వద్దన డోర్ నెం: 10-104-14-2 గ్రామ కాపురస్తులు రావిక్రింది రామసుబ్బారావు గారి భార్య రావిక్రింది సత్యవతి గారు ... మార్కాపురం యస్.ఆర్.ఓ.లో డి.12/02/2018. డ.నెం.756/2018రుగా రిజిష్టరు పొంది క్రయ దస్తావేజు రీత్యా సర్వ హక్కులు సంక్రమించబడి, దఖలాగా వారి పేరిట పొందినట్లేన్న ఆస్తిన్నీ.

దిగువ షెడ్యూల్ దాఖలా 2వ వారి నుండి : ప్రకాశం జిల్లా, మార్కాపురం, నెహ్రూబజార్, డోర్ నెం.7-662-G-2, కాపురస్తులు గూటూరి రంగస్వామి గారి కుమారుడు గూటూరి రంగప్రసాద్ గారు 1) మూరమంచు గురునాథం 2) గుమ్మా కాలమ్మ గారి వలన విక్రయం పొంది మార్కాపురం యస్ ఆర్.ఓ.లో డి.16/05/2018. డ.నెం.2506/2018.రు గా రిజిష్టరు పొందిన క్రయ దస్తావేజు రీత్యా సర్వ హక్కులు సంక్రమించబడి, దఖలాగా వారి పేరిట పొందినట్లేన్న ఆస్తిన్నీ.

దిగువ షెడ్యూల్ దాఖలా 3వ వారి నుండి. ప్రకాశం జిల్లా, మార్కాపురం మున్సిపాలిటి, మార్కాపురం, సాయిబాబా గుడి దగ్గర, డోర్ నెం. 7-382-VI, రావిక్రింది రామసుబ్బారావు గారి కుమారుడు **రావిక్రింది కోటేశ్వరరావు** గారు ... మార్కాపురం యస్.ఆర్.ఓ.లో డి.12/02/2018. డ.నెం.755/ 2018.రుగా రిజిష్టరు పొంది మరియు క్రయ దస్తావేజు రీత్యా సర్వ హక్కులు సంక్రమించబడి, దఖలాగా వారి పేరిట పొందినట్లేన్న, ఆస్తిన్నీ.

దిగువ షెడ్యూల్ దాఖలా 4వ వారి నుండి: ప్రకాశం జిల్లా, మార్కాపురం, ... వారి వీధి, డోర్ నెం: 3-361, కాపురస్తులు గంగిశెట్టి సుబ్బేశ్వరరావు గారి కుమారుడు గంగిశెట్టి వేణుగోపాల శ్రీనివాసరావు గారు 1) గుమ్మా ... 2) గుమ్మా ... గారి వలన విక్రయం పొంది మార్కాపురం యస్.ఆర్.ఓ. లో డి.16/10/ 2018. డ.నెం.5622/2018.రు గా రిజిష్టరు పొందిన క్రయ దస్తావేజు రీత్యా సర్వ హక్కులు సంక్రమించబడి, దఖలాగా వారి పేరిట పొందినట్లేన్న, ఆస్తిన్నీ.

దిగువ షెడ్యూల్ దాఖలా 5వ వారి నుండి: ప్రకాశం జిల్లా, మార్కాపురం, ... వారి వీధి, డోర్ నెం:3 361, కాపురస్తులు గంగిశెట్టి వేణుగోపాల శ్రీనివాసరావు గారి భార్య గంగిశెట్టి భవాని గారు రావిక్రింది వెంకట తులసి లక్ష్మి గారి వలన విక్రయం పొంది మార్కాపురం యస్.ఆర్.ఓ.లో డి.17/08/2018. డ.నెం. 4442/ 2018.రుగా రిజిష్టరు పొందిన క్రయ దస్తావేజు రీత్యా సర్వ హక్కులు సంక్రమించబడి, దఖలాగా వారి పేరిట పొందినట్లేన్న ఆస్తిన్నీ.

దిగువ షెడ్యూల్ దాఖలా 6వ వారి నుండి: ప్రకాశం జిల్లా, మార్కాపురం మున్సిపాలిటి, మార్కాపురం, సాయిబాబా గుడి దగ్గర, డోర్ నెం: 10 104 14 2, రావిక్రింది కోటేశ్వరరావు గారి భార్య రావిక్రింది తులసి లక్ష్మి గారు ... గారి భార్య ... సోమలక్ష్మి గారి వలన విక్రయం పొంది మార్కాపురం యస్.ఆర్.ఓ.లో డి.12/02/2018. డ.నెం.754/2018. రుగా రిజిష్టరు పొంది మరియు రాయుడు ... గారి కుమారుడు రాయుడు శ్రీనివాసరావు గారి వలన విక్రయం పొంది మార్కాపురం యస్.ఆర్.ఓ.లో డి.12/02/2018. డ.నెం.753/2018.రు గా రిజిష్టరు పొందిన క్రయ దస్తావేజు రీత్యా సర్వ హక్కులు సంక్రమించబడి, దఖలాగా వారి పేరిట పొందినట్లేన్న ఆస్తిన్నీ.

దిగువ షెడ్యూల్ దాఖలా 7వ వారి నుండి: ప్రకాశం జిల్లా, మార్కాపురం, విజయ టాకీస్ రోడ్, డోర్ నెం: 10 308 F, కాపురస్తులు వాగిచర్ల వెంకట గుప్త గారి కుమారుడు వాగిచర్ల కుమార్ గారు 1) గాదంశెట్టి సరస్వతి 2) హొట్టి వెంకట లక్ష్మీ గారి వలన విక్రయం పొంది మార్కాపురం యస్.ఆర్.ఓ.లో డి.20/09/2018. డ.నెం.5117/2018.రు గా రిజిష్టరు పొంది మరియు ... శ్రీనివాసరావు గారి వలన విక్రయం పొంది మార్కాపురం యస్.ఆర్.ఓ.లో డి. 22/10/2020. డ.నెం.6008/2020.రు గా రిజిష్టరు పొంది మరియు త్రిపురారి ... గారి వలన విక్రయం పొంది మార్కాపురం యస్ ఆర్.ఓ.లో డి. 21/12/2020. డ.నెం. 7004/2020.రుగా రిజిష్టరు పొందిన క్రయ దస్తావేజు రీత్యా సర్వ హక్కులు సంక్రమించబడి, దఖలాగా వారి పేరిట పొందినట్లేన్న, ఆస్తిన్నీ.

దిగువ షెడ్యూల్ దాఖలా 8వ వారి నుండి. ప్రకాశం జిల్లా, మార్కాపురం, విజయ టాకీస్ రోడ్, డోర్ నెం: 10-308-F, కాపురస్తులు వాగిచర్ల సుబ్బారాయుడు గారి కుమారుడు వాగిచర్ల వెంకట గుప్త గారు 1) గాదంశెట్టి సరస్వతి 2) హొట్టి వెంకట లక్ష్మీ గారి వలన విక్రయం పొంది మార్కాపురం యస్.ఆర్.ఓ.లో డి. 20/09/2018. డ.నెం.5118/2018.రుగా రిజిష్టరు పొందిన క్రయ దస్తావేజు రీత్యా సర్వ హక్కులు సంక్రమించబడి, దఖలాగా వారి పేరిట పొందినట్లేన్న, ఆస్తిన్నీ.

షెడ్యూలు దాఖలా.

1వ అయిటం.- ప్రకాశం జిల్లా, పెద్దారవీడు మండలం, ప్రగళ్ళపాడు గ్రామ సర్వే నెం: 94రులో దాఖలా య.7.02సెం, గ్రామ సర్వే నెం: 101/1రులో దాఖలా య.2.88సెం, గ్రామ సర్వే నెం: 101/3రులో దాఖలా య.2.77సెం, గ్రామ సర్వే నెం: 101/5రులో దాఖలా య.1-38.5సెం, గ్రామ సర్వే నెం: 110రులో దాఖలా య.3.48సెం, గ్రామ సర్వే నెం: 111/1రులో దాఖలా య. 3.50సెం, వెరసి య: 21-01.5సెంట్లు, స్థిరాస్తి శేరి మెట్ట భూమికి హద్దులు. తూర్పు:- గుమ్మా ... వగైరాల భూమి, దక్షిణం:- రావిక్రింది కోటేశ్వరరావు వగైరాల భూమి, పడమర:- రావిక్రింది కోటేశ్వరరావు వగైరాల భూమి, ఉత్తరం: ... వగైరాల భూమి, ఈ హద్దుల మధ్య గల య.21-01.5సెంట్లు (ఇరవై ఒక్క యకరాలు ఒక సెంటున్నర) మెట్టభూమి.

2వ అయిటం.- ప్రకాశం జిల్లా, పెద్దారవీడు మండలం, ప్రగళ్ళపాడు గ్రామ సర్వే నెం: 112-2A1.రులో దాఖలా య.2.96సెం గ్రామ సర్వే నెం: 111-2రులో దాఖలా య.1.47సెం, వెరసి య.4.43సెంట్లు స్థిరాస్తి శేరి మెట్ట భూమికి హద్దులు తూర్పు:- రావిక్రింది కోటేశ్వరరావు వగైరాల భూమి, దక్షిణం:- రావిక్రింది కోటేశ్వరరావు వగైరాల భూమి, పడమర:- రావిక్రింది కోటేశ్వరరావు వగైరాల భూమి, ఉత్తరం: గుమ్మా ఎర్రాయ్య వగైరాల భూమి. ఈ హద్దుల మధ్య గల య.04.43సెంట్లు (నాలుగు యకరాలు నలభై మూడు సెంట్లు) మెట్టభూమి.

3వ అయిటం.- ప్రకాశం జిల్లా, పెద్దారవీడు మండలం, ప్రగళ్ళపాడు గ్రామ సర్వే నెం: 92/2Aరులో దాఖలా య.0.80సెం, గ్రామ సర్వే నెం: 99రులో దాఖలా య.9.05సెం, గ్రామ సర్వే నెం: 97/1రులో దాఖలా య.1.78సెం, గ్రామ సర్వే నెం: 101/5రులో దాఖలా య.1-38.5సెం, గ్రామ సర్వే నెం: 101/2రులో దాఖలా య.2.89సెం, గ్రామ సర్వే నెం: 95/1రులో దాఖలా య.4.69సెం, గ్రామ సర్వే నెం: 95/4రులో దాఖలా య.2.32సెం, గ్రామ సర్వే నెం: 98రులో దాఖలా య.8.62సెం, గ్రామ సర్వే నెం: 101/1రులో దాఖలా య.2.00సెం, గ్రామ సర్వే నెం: 101/4రులో దాఖలా య.2.07సెం, వెరసి య.36-20.5సెంట్లు, స్థిరాస్తి శేరి మెట్ట భూమికి హద్దులు. తూర్పు:- రావిక్రింది వెంకట తులసీ లక్ష్మీ వగైరాల భూమి, దక్షిణం:- రావిక్రింది వెంకట తులసీ లక్ష్మి వగైరాల భూమి, పడమర:- మూరమంచు ... వగైరాల భూమి, ఉత్తరం: కంచెర్ల లక్ష్మమ్మ వగైరాల భూమి. ఈ హద్దుల మధ్య గల య.36-20.5సెంట్లు (ముప్పై ఆరు యకరాల ఇరవైన్నర సెంట్లు) మెట్టభూమి.

4వ అయిటం:- ప్రకాశం జిల్లా, పెద్దారవీడు మండలం, ప్రగళ్ళపాడు గ్రామ సర్వే నెం: 112-2Bరులో దాఖలా య.4.43సెం స్థిరాస్తి శేరి మెట్ట భూమికి హద్దులు. తూర్పు:- కొండ, దక్షిణం:- గూటూరి రంగ ప్రసాద్ గారి భూమి, పడమర:- మూరమంచు ... వగైరాల గారి భూమి, ఉత్తరం: ... గారి భూమి. ఈ హద్దుల మధ్య గల య.4.43సెంట్లు (నాలుగు యకరాల నలభై మూడు సెంట్లు) మెట్టభూమి.

5వ అయిటం:- ప్రకాశం జిల్లా, పెద్దారవీడు మండలం, ప్రగళ్ళపాడు గ్రామ సర్వే నెం: 109రులో దాఖలా య.16.94సెం, స్థిరాస్తి శేరి మెట్ట భూమికి హద్దులు. తూర్పు:- సర్వే నెం: 110, 111/1 దాఖలా భూమి, దక్షిణం:- కొండ, పడమర:- నరాల శ్రీనివాసరాజు గారి భూమి, ఉత్తరం: మూరమంచు గురునాథం గారి భూమి, ఈ హద్దుల మధ్య గల య-16.94సెంట్లు (పదహారు యకరాల తొంభై నాలుగు సెంట్లు) మెట్టభూమి.

6వ అయిటం:- ప్రకాశం జిల్లా, పెద్దారవీడు మండలం, ప్రగళ్ళపాడు గ్రామ సర్వే నెం: 110రులో దాఖలా య.3.49సెం, గ్రామ సర్వే నెం: 111 1రులో దాఖలా య.3.53సెం, గ్రామ సర్వే నెం: 93రులో దాఖలా య.9.44సెం, వెరసి య:16.46సెంట్లు, స్థిరాస్తి శేరి మెట్ట భూమికి హద్దులు. తూర్పు:- నరాల శ్రీనివాసులు వగైరాల భూమి, దక్షిణం:- ... వగైరాల భూమి, పడమర:- కంచెర్ల లక్ష్మమ్మ వగైరాల భూమి, ఉత్తరం: రావిక్రింది కోటేశ్వరరావు వగైరాల భూమి, ఈ హద్దుల మధ్య గల య:16.46 సెంట్లు (పదహారు యకరాలు నలభై ఆరు సెంట్లు) మెట్టభూమి.

7వ అయిటం:- ప్రకాశం జిల్లా, పెద్దారవీడు మండలం, ప్రగళ్ళపాడు గ్రామ సర్వే నెం: 90రులో దాఖలా య.4.00సెం, గ్రామ సర్వే నెం: 101 6రులో దాఖలా య.3.06సెం, గ్రామ సర్వే నెం: 94రులో దాఖలా య.1.00సెం, వెరసి య:8.06సెంట్లు, స్థిరాస్తి శేరి మెట్ట భూమికి హద్దులు. తూర్పు:- రావిక్రింది వెంకట తులసి లక్ష్మీ వగైరాల భూమి, దక్షిణం:- రావిక్రింది సత్యవతి వగైరాల భూమి, పడమర:- రావిక్రింది కోటేశ్వరరావు వగైరాల భూమి, ఉత్తరం: నరాల శ్రీనివాసరాజు వగైరాల భూమి, ఈ హద్దుల మధ్య గల య:8.06 సెంట్లు (ఎనిమిది యకరాలు ఆరు సెంట్లు) మెట్టభూమి.

8వ అయిటం:- ప్రకాశం జిల్లా, పెద్దారవీడు మండలం, ప్రగళ్ళపాడు గ్రామ సర్వే నెం: 100-1రులో దాఖలా య.2.98సెం, గ్రామ సర్వే నెం: 99రులో దాఖలా య. 1.88సెం, వెరసి య: 4.76 సెంట్లు, స్థిరాస్తి శేరి మెట్ట భూమికి హద్దులు. తూర్పు:- రావిక్రింది తులసీ లక్ష్మీ వగైరాల భూమి, దక్షిణం:- రావిక్రింది కోటేశ్వరరావు వగైరాల భూమి, పడమర: - రావిక్రింది వెంకట తులసి లక్ష్మీ వగైరాల భూమి, ఉత్తరం : రావిక్రింది కోటేశ్వరరావు వగైరాల భూమి. ఈ హద్దుల మధ్య గల య:4.76 సెంట్లు (నాలుగు యకరాలు డెబ్బై ఆరుసెంట్లు) మెట్టభూమి.

1 నుండి 8 వరకు గల అయిటంలు వెరసి య:112.30సెంట్లు భూమికి లోగడ వంటే మాములు మార్గము మరియు నదరాస్తిపై యావత్తుంటు హక్కులు కలవు.

ఇట్లు : పేర్ని నాగ పవన్ కుమార్, యం.కామ్., ఎల్.ఎల్.బి.,
డా.జి.మధుసూదన్, డి.కృష్ణారావు అడ్వకేట్స్.
హైస్కూల్ రోడ్, విజయవాడ-520010. ఫోన్ నెం: +91-9885103119, +91-9240451423.

Dt: 20-02-2025
VIJAYAWADA.